ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646






శుక్రవారం, డిసెంబర్ 4, 2025 | పేజీలు: 7


# ఎన్నికల విధుల్లో అప్రమత్తత తప్పనిసరి


**కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి.**

**ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ.**



బోధన్ డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి) గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. గురువారం ఆయన ఎడపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ నెల 11న జరిగే పోలింగ్‌కు సంబంధించి ఇప్పటి వరకు చేపట్టిన నామినేషన్ల స్వీకరణ, పరిశీలనతో పాటు నిర్వహణ ప్రక్రియలను కలెక్టర్ సమీక్షించారు. ఎన్నికల నిర్వహణ పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించిన ఆయన, పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామగ్రి, మెటీరియల్, సిబ్బంది

# ఎన్నికల విధి నిర్వహణలో అలసత్వం.. ఎంపీడీఓ,ఎంపీవో సస్పెండ్



ఎంపీఓ ప్రభాకర్ చారి



మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లలిత కుమారి,

**నాగిరెడ్డిపేట్,డిసెంబర్04(ప్రజాజ్యోతి):**

స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో అలసత్వం వహించిన నాగిరెడ్డిపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి లలిత కుమారి,ఎంపీవో ప్రభాకర్ చారిపై సస్పెండ్ వేటు పడింది.ఎంపీడీఓ,ఎంపీవోను విధుల్లో నుంచి తొలిగిస్తు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ గురువారం ఆదేశాలు జారి చేశారు.రెండవ విడత నామినేషన్ల స్వీకరణలో మండలంలో నవంబర్ 30 నుంచి డిసెంబర్ 02న వరకు నామినేషన్ స్వీకరించగ సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థుల నామినేషన్ సంఖ్యను తప్పుడు నివేదికతో జిల్లా అధికారులకు సమర్పించారు. కాగా అర్ధరాత్రి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్పీవో సురేందర్ మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని సిబ్బందితో కలిసి వ్యత్యాసాన్ని సరిచేసి నివేదికను సమర్పించారు.ఇట్టి విషయంపై ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహారెడ్డి విచారణ జరిపి అట్టి నివేదికను కలెక్టర్ కు సమర్పించారు. ఎన్నికల సమయంలో ఎంపీడీవో లలిత కుమారి, ఎంపీఓ ప్రభాకర్ చారి స్థానికంగా లేకపోవడంతో పాటు,అధికారులు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించారని,విధి నిర్వహణలో అలసత్వం వహించినందుకు విధుల్లో నుంచి తొలగిస్తూ కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేసాం


# ఇందల్వాయి చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

**పంచాయతీ ఎన్నికల దృశ్య విశృత తనిఖీలు నిర్వహించాలి**



# గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ ను నియమ నియమావళిని పారదర్శకంగా అమలు చేయాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని**



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 4. (ప్రజాజ్యోతి)

గ్రామ పంచాయితీ ఎన్నికల లో భాగంగా సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలుగా జరగనున్న పోలింగ్ ప్రక్రియలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అన్నారు.

# ఇందల్వాయి చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి

ఇందల్వాయి డిసెంబర్ 4 ( ప్రజా జ్యోతి న్యూస్ ప్రజా జ్యోతి న్యూస్ ) ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిపై గల ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద ఏర్పాటుచేసిన చెక్ పోస్టును నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య గురువారం అకస్మికంగా తనిఖీ చేశారు, గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య వాహన తనిఖీలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు, వాహన తనిఖీలలో పోలీసులు ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, అనంతరం ఇందల్వాయి టోల్ ప్లాజా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు, 50వేలకు మించి నగదును తీసుకు వెళ్ళరాదని సూచించారు, అలాగే నగదు పరిమితంగానే తీసుకు వెళ్లాలన్నారు, మద్యం పరిమితికి మించి తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఎస్ఎస్ టీమ్ ఇంచార్జ్ సాయికుమార్, రవీందర్, డిచ్పల్లి సీఐ వినోద్ రెడ్డి, ఎస్ ఐ సందీప్ తదితరులు పాల్గొన్నారు

### ఎన్నికల విధుల్లో అప్రమత్తత

# తప్పనిసరి

నియామకం, జోనల్ అధికారుల ఏర్పాటు వంటి అంశాలపై అవగాహన తీసుకున్నారు. సర్వీస్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం కనబరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తి అవగాహనతో అమలు చేయాలని, క్రమశిక్షణతో పనులు నిర్వహించాలని సూచించారు. సమీక్ష సమావేశంలో ఎం.పీ.డీ.ఓ శంకర్, తహసిల్దార్ దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ పంచాయితీ ఎన్నికల పోలింగ్ ను నియమ నియమావళిని

# పారదర్శకంగా అమలు చేయాలి

గురువారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, జిల్లా పంచాయతీ అధికారులతో పోలింగ్ ప్రక్రియ నిర్వహణ ఎన్నికల కమిషనర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు- 2025 నేపథ్యంలో పోలింగ్ ప్రక్రియ ఎన్నికల ప్రవర్తన నియమావళిని సమర్థవంతంగా అమలు చేయాలని, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల చివరి విడత నామినేషన్ల ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. 3వ విడతలో నిర్వహించే ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నిబంధనల ప్రకారం ఎన్నికల ప్రకటన, ఫారాలు జారీ చేయాలని, ఉప సర్పంచ్ ఎన్నిక పరోక్షంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ, ఫారం 14, 20 వినియోగం పై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో నెలకొన్న సమస్యలు, అందిన ఫిర్యాదుల పరిష్కారంపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సూచించారు. నివేదికలు, టి - పోల్ ఎంట్రీలు, రికార్డులు, మిస్ మ్యాచ్ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని, స్టేజ్ 2 ఆర్. ఓ. ల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని , సర్పంచ్ స్థానాల ఎన్నిక మొదటి విడతలో (11) స్థానాలు ఏకగ్రీవం ,(156 ) స్థానాలలో పోలింగ్ నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ మదన్ మోహన్ , పంచాయతీ అధికారి మురళీ, ఆర్డీఓ వీణ జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి చందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### బ్రహ్మకుమారీస్ మెడికల్ వింగ్ ఆధ్వర్యంలో

# అవగాహన కార్యక్రమం




నారాయణపేట:
ప్రస్తుత సవమాజానికి ఇలాంటి కార్యక్రమాలు అత్యంత అవసరమనికలెక్టర్ సిక్తపట్నాయక్ పేర్కొన్నారు. నశముక్త భారత్ అభియాన్ భాగంగా బ్రహ్మకుమారీస్ ఈశ్వరియ విశ్వవిద్యాలయం మెడికల్ వింగ్ విభాగం తరఫున నిర్వహించిన అవగాహనా ర్యాలీని కలెక్టర్ సిక్తాపట్నాయక్ గురువారం కలెక్టరేట్ ప్రాంగణంలో జెండా ఊపి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి టీచర్ అక్కయ్యలు బీకే మంజుల, జయ, బీకే అన్నయ్యలు, రిటైర్డ్ జిల్లా రవాణా అధికారి ఎల్. వీరస్వామి పాల్గొన్నారు. 2023 నుంచి సోషల్ జస్టిస్ మంత్రిత్వ శాఖ బ్రహ్మకుమారీస్ సంస్థ మధ్య కుదిరిన ఎంఓయూకి అనుగుణంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అన్నారు.సంస్థ ప్రతినిధులు వమాట్లాడుతూ, 21వ శతాబ్దాన్ని అడిక్షన్-ఫ్రీ ఇండియాగా మార్చడం లక్ష్యం. వ్యసనం అంటే డ్రగ్స్ మాత్రమే కాదు, టెక్నాలజీని దుర్వినియోగం చేయడం కూడా పెద్ద సమస్య. ఇందులో 15-25 ఏళ్ల యువతలో 90 శాతం మంది చిక్కుకుంటున్నారు. పని ఒత్తిడి, మానసిక ఒత్తిడినుంచి బయటపడేందుకు రాజయోగ మెడిటేషన్, శిస్సుగల జీవనశైలి అవసరం అని తెలిపారు.ప్రతి రోజు టొబాకో,ధూమపానం వ్యసనాల వల్ల దేశంలో 2,500-3,000 మంది వరకు మరణిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా నారాయణపేట జిల్లా పాఠశాలలు, కాలేజీల్లో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లపై అధికారులకు శిక్షణ

- **జిల్లాలో స్వేచ్ఛా, నిష్పాక్షిక ఎన్నికలు జరగేలా ఎన్నికల అధికారులు నిబద్ధతతో పనిచేయాలి**
- **జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బాదావత్ సంతోష్**




నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా క్షేత్రస్థాయిలో ఎన్నికలను నిర్వహించాలని, ఎన్నికల డ్యూటీలో పనిచేసే ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ఎన్నికల అధికారులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సూచించారు.గురువారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు, నిర్వహణ, పోలింగ్ ప్రక్రియ, ఎంసీసీ అమలు, బ్యాలెట్ పత్రాల లెక్కింపు, తదితర అంశాలపై ప్రిసైడింగ్ మరియు సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో శిక్షణ ఎన్నికల ప్రధాన ఏర్పాట్లు ఇతర అంశాలపై ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ....., గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రిసైడింగ్ అధికారులు, ఎంపీడీవోల బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఏ చిన్న పొరపాట్లు జరిగిన ఎన్నికల నిబంధనల ప్రకారం అత్యంత కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాగర్ కర్నూల్ జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ....... జిల్లాలో జరగనున్న తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, విధులు నిర్వహించే ఉపాధ్యాయులు, ఉద్యోగులు అత్యంత నిబద్ధతతో, బాధ్యతతో పనిచేయాలని జిల్లా సాధారణ పరిశీలకురాలు రాజ్యలక్ష్మి సూచించారు. ఎన్నికల వ్యయ పరిశీలకులు భీవ్లా నాయక్ మాట్లాడుతూ..... సర్పంచులు, వార్డు సభ్యుల పదవులకు పోటీ చేస్తున్న అభ్యర్థులు ఎన్నికల్లో చేస్తున్న వ్యయాలపై నిఘా పెట్టాలని సూచించారు. పంచాయతీరాజ్ చట్టం అభ్యర్థులకు నిర్ణీత వ్యయ పరిమితి విధించిందని, అది దాటితే చర్యలకు ఉపక్రమించాలని సూచించిందని ఆయన తెలిపారు

జిల్లాలో 5,000కు మించి జనాభా గల గ్రామాల్లో సర్పంచి అభ్యర్థులు రూ.2.50 లక్షలు, వార్డు అభ్యర్థులు రూ.50 వేలు; 5,000 కంటే తక్కువ జనాభా ఉంటే సర్పంచి అభ్యర్థులు రూ.1.50 లక్షలు, వార్డు అభ్యర్థులు రూ.30 వేల వరకే వెచ్చించాలనే పరిమితిని అమలు చేయాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా నమోదు చేయాలని, నామినేషన్ దాఖలు నుంచే అభ్యర్థుల వ్యయాలను పరిగణనలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ శిక్షణా తరగతుల్లో అదనపు కలెక్టర్ దేవ సహాయం, డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్, వివిధ శాఖల ఎన్నికల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్

నారాయణపేట : గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ కు సంబం ధించిన సామాగ్రి పంపిణీని కార్యక్రమాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షించారు. జిల్లా కేంద్రా నికి సమీపంలోని శ్రీ దత్త బృందావన్ బీఈడీ కళాశా లలో ఏర్పాటు చేసిన ఎన్ని కల సామాగ్రి పంపిణీ కేంద్రా న్ని కలెక్టర్ సందర్శించారు. జిల్లాలో తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే కోస్గి, కొత్తపల్లి, గుండుమల్, మద్దూర్ మండలాలలోని అన్ని గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక కోసం అవసరమైన బ్యాలెట్ పేపర్లు, బాక్సులు, ఇతర సామాగ్రి అన్ని సరిగ్గా ఉన్నాయా లేదా అని కలెక్టర్ సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, ఎస్ డి సి రాజేందర్ గౌడ్, డిపిఓ సుధాకర్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, మద్దూరు, గుండుమల్ ఎంపీడీవోలు పాల్గొన్నారు.



### ఎన్నికల పోలింగ్ సిబ్బందికీ

# ఉత్తర్వు కాపీ సజావుగా అందే విధంగా చూడాలి

వనపర్తి ప్రతినిధి :
ఎన్నికల విధులు కేటాయించిన పోలింగ్ సిబ్బంది అందరికీ ఉత్తర్వు కాపీ సజావుగా అందే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అథారిటీ ఆదర్శ్ సురభి ఆదేశించారు.గురువారం కలెక్టర్ ఛాంబర్ తొలివిడత ఎన్నికలు జరిగే అయిదు మండలాలకు సంబందించి ఎన్నికల పరిశీలకుల ఆధ్వర్యంలో రెండవ ర్యాండమైజెషన్ ప్రక్రియ ద్వారా మండలానికి టీ ములను కేటాయించారు.ఘనపూర్ మండలానికి సంబంధించిన 29 గ్రామ పంచాయతీలకు ఒక ప్రిసైడింగ్ అధికారి, ఒక సహాయ పోలింగ్ అధికారి ఒక టీమ్ చొప్పున 211 టీమ్ లను, 12 చొప్పున 36 టీమ్ లను, 13 ఒక టీమ్ ను వెరసి 248 టీములు ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. గోపాల్పేట మండలానికి సంబంధించి 15 గ్రామ పంచాయతీలకు 11 (70) టీమ్ లు, 12 (61) టీములు, 13 (5) టీములు వెరసి 136 టీములు కేటాయించారు.పెద్దమందడి మండలములోని 23 గ్రామ పంచాయతీలకు 11 (167) టీములు, 12 (45)టీములు వెరసి 212 టీములు కేటాయించారు.యేదుల మండలానికి సంబంధించిన 11 గ్రామ పంచాయతీలకు 11 (78) టీములు, 12 (24) టీములు వెరసి 102 టీములును కేటాయించారు. రేవల్లి మండలానికి సంబంధించి 9 గ్రామ పంచాయతీలకు 11 (50) టీములు, 12 (32) వెరసి 82 టీములను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. ఇప్పుడు కేటాయించిన టీముల నుండి మూడవ ర్యాండమైజేషన్ ప్రక్రియ ద్వారా పోలింగ్ సిబ్బందిని ఆయా పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుంది. వనపర్తి జిల్లా సాధారణ పరిశీలకులు మల్లయ్య బట్టు, వ్యయ పరిశీలకులు యం. శ్రీనివాసులు, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, డి.పి.ఓ తరుణ్ చక్రవర్తి, డివిజనల్ పంచాయతీ అధికారి రఘుపతి రెడ్డి, ర్యాండమైజేషన్ ప్రక్రియను పరిశీలించారు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

## సర్పంచ్ అభ్యర్థి మద్యం పట్టివేత

### ఎస్సై పి. రాజశేఖర్



**రామారెడ్డి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)**
రామారెడ్డి గ్రామం సర్పంచ్ అభ్యర్థిగా ఉన్న పడిగెల శ్రీనివాస్ ఇంట్లో అక్రమంగా మద్యం నిల్వ చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం ఆధారంగా, అభ్యర్థి ఇంటి లో సోదాలు చేయగా96 క్వార్టర్స్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు స్థానిక ఎస్సై పి.రాజశేఖర్ తెలిపారు.

## గజ్యానాయక్ తండా గ్రామ ప్రజలకు బాండ్ పేపర్ పై రాసిచ్చిన సర్పంచ్ పోటీదారు

### - సర్పంచ్ అభ్యర్థి గోనే శివాని సూర్య కృష్ణ



**మాచారెడ్డి డిసెంబర్ 4.(ప్రజా జ్యోతి)**
మాచారెడ్డి మండలంగజ్యానాయక్ తండా గ్రామ ప్రజలకు సవినయింగా నమస్కారించి తెలియజేస్తున్నానీ సర్పంచిగా పోటీ చేసే అభ్యర్థి బాండ్ పేపర్ పై తాను గెలిచిన తర్వాత చేసే పనుల వివరాలను వివరించారు. గోనె శివాని గజ్యానాయక్ తండా గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన తర్వాత 6 నెలల నుండి 1 సంవత్సర లోపు ప్రధాన రహదారి అయిన సిరిసిల్ల - కామారెడ్డి రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజి నిర్మాణం, సెంటర్ లైటింగ్ ఏర్పాటు చేయని పక్షంలో రాజీనామా చేసి ప్రజా ఉద్యమంలో పాల్గొంటానని మాటిస్తున్నాను. ఈ బాండ్ పేపర్ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతుంది.

## లింగాయపల్లిలో ఇద్దరు బడి బయటి పిల్లలను గుర్తింపు

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**
కామారెడ్డి మండలం లింగయ్య పల్లి గ్రామంలో గురువారం ఇద్దరు బడి బయటి పిల్లలను ఉపాధ్యాయుడు కృష్ణారావు సిఆర్పి చిరంజీవిల ఆధ్వర్యంలో గుర్తించారు మండలంలోని చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో 9వ తరగతి వరకు చదువుకున్న పరుష బోయిన అభిలాష్ ధర్మకోని బన్నీ అనే ఇద్దరు విద్యార్థులు పదవ తరగతి చదవకుండా బడి మానేశారని వారు తెలిపారు అయితే వీరిని గుర్తించి కౌన్సిలింగ్ చేశారు బడి ఎందుకు మానేసారని విద్యార్థులను ప్రశ్నించగా పరిషబోయిన అబ్లాష్ అనే విద్యార్థి తన తండ్రి చనిపోయాడని మరో విద్యార్థి ధర్మకోని బన్నీ కాళ్లకు పండ్లు అధ్యయాన్ని బడి మానేసినట్లు పేర్కొన్నారు దీనితో వీరిద్దరితో ఓపెన్ ఎస్ఎస్సి కట్టించినట్లు వారు తెలిపారు




## గాంధారి లో ఘనంగా దత్తాత్రేయ ఆలయంలో జయంతి వేడుకలు





**గాంధారి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండల కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతి వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. పర్వదినం సందర్భంగా తెల్లవారుఝాము నుంచే భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు, అభిషేకాల్లో పాల్గొన్నారు.ఆలయ పురోహితుల ఆధ్వర్యంలో మహామంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక అలంకరణతో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తుల కోసం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.దత్త జయంతి వేడుకలకు గ్రామ ప్రజలు, భక్తులు, స్థానిక నాయకులు, మహిళా లు పాల్గొని పూజా కార్యక్రమాలను దర్శించుకున్నారు.

## వ్యక్తి అదృశ్యం



**సదాశివనగర్ డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**
సదాశివనగర్ మండలంలోని తిర్మన్ పల్లి గ్రామానికి చెందిన సప్పెటి రాములు(53) అనే వ్యక్తి బుధవారం ఉదయం ఇంటి నుండి ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోవడంతో, కుటుంబీకులు చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇండ్లలో గాలించిన ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు గురువారం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు. సంబంధిత వ్యక్తి ఎవరికైనా కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ 8712686164 నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు.

## వార్డులో జోరుగా ప్రచారం

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 4**
బీబీపేట మండల కేంద్రంలో సర్పంచ్ అభ్యర్థులతో పాటు వార్డు నంబర్ అభ్యర్థులు ప్రచారం జోరుగా సాగిస్తున్నారు. ఈ సందర్భంగా 13వ వార్డు అభ్యర్థి బట్టుపల్లి రేవతి రాము మాట్లాడుతూ ఇట్టి 13వ వార్డులో ఉన్న సమస్యలు డ్రైనేజీ, వాటర్, వీధి దీపాలు, పరిశుభ్రత, కార్యక్రమాలు చేపిస్తానని మరియు ఇట్టి వార్డులో వార్డులో ఉన్న సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటానని మీ వెంటే ఉంది మీ సమస్యలకు పరిష్కారం చేస్తానని నా యొక్క గుర్తు గ్యాస్ పొయ్యి గుర్తు పై మీ యొక్క అమూల్యమైన ఓటు వేసి నన్ను ఆశీర్వదించ గలరని కోరుచున్నానుఅని తెలిపారు.



## మద్యం బాటిల్లతో దొరికిన బిహారీ కూలీలు

**భిక్కనూరు, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**
భిక్కనూరు పట్టణంలోని బస్టాండ్ వద్ద ఎన్నికల సందర్భంగా విధులు నిర్వహిస్తున్న గిర్ధవర్ బాలయ్య, కానిస్టేబుల్ రామాంజనేయులు వాహనాలు తనిఖీ చేపట్టినపుడు జంగంపల్లి రైస్ మిల్ లో పనిచేసే బీహారి కూలీలు బైక్ పై తీసుకుపోతున్న లిక్కర్ నీ పట్టుకోవడం జరిగింది. అందులో 51 క్వాటర్లు,ఒక హాఫ్ ఉన్నాయి. వాటి విలువ 6,100గా తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది

## శ్రీదత్తాత్రేయ జయంతి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**ఎల్లారెడ్డి, డిసెంబర్-4(ప్రజా జ్యోతి)**
ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న దత్తాత్రేయ జయంతి వేడుకలు మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఆలయ పూజారి వేదమంత్రాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం మాజీ ఎమ్మెల్యే సురేందర్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని దత్తాత్రేయుని మొక్కుకున్నారు అనంతరం నూతనంగా నిర్మిస్తున్న భవనాన్ని సందర్శించారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ కార్యకర్తలు తులసీదాస్,భరత్, బారాస మండల పట్టణ అధ్యక్షులు జలంధర్ రెడ్డి ఆదిమూలం సతీష్ కుమార్, ఎల్లారెడ్డి సొసైటీ అధ్యక్షులు ఏగుల నర్సింలు, మాజీ కౌన్సిలర్ సాయిలు శ్రవణ్ అరవింద్ గౌడ్ పృథ్వీరాజ్ గంగారెడ్డి విట్టల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంకితభావం సమయపాలన ముఖ్యం



**బిక్కనూరు, డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**
బిక్కనూరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశాడే కార్యక్రమాన్ని వైద్యాధికారి దివ్య నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 41 మంది ఆశాలు మరియు ఏడు ఉపకేంద్రాలలోని ఏఎన్ఎంలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ఐవి, సుఖ వ్యాధులు ఎలా సోకుతాయో, మరి వాటి వివరణ, నివారణ మార్గాలు,సోకిన వారికి లభించే వైద్య సేవలను గురించి సూచనలు చేశారు. ముఖ్యంగా యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు ఆరోగ్యం పట్ల శ్రద్ధను వహిస్తూ, హెచ్ఐవి పట్ల అవగాహనను కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం మండల ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణారెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా నోడల్ అధికారి రాణి,సూపర్వైజర్ సువర్ణ, రాజమణి పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటా

## సర్పంచ్ అభ్యర్థి బండి ప్రవీణ్ ఎంబీఏ

**రామారెడ్డి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి గ్రామ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి ప్రవీణ్ కుమార్ తనకు లేడీస్ పర్స్ గుర్తు కేటాయించడం జరిగిందని, ఈ యొక్క గుర్తుకు ప్రజలందరూ ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. సర్పంచిగా తాను మేనిఫెస్టోను విడుదల చేశాను అదేవిధంగా ఈ క్రింది అంశాలను కూడా పరిగణలోకి తీసుకొని సాయశక్తుల కృషి చేస్తాను ముఖ్యంగా కోతుల, వీధి కుక్కల నియంత్రణ ప్రణాళిక,గ్రామ మహిళా భద్రతా హెల్ప్ లైన్ ఏర్పాటు,ఉచిత బస్ పాస్ (అర్హతను బట్టి)
స్వయం సహాయక సంఘాల వారికి మార్కెటింగ్ లో శిక్షణ ఉపాధి సంస్థల ఏర్పాటులో ప్రత్యేక చొరవ,
మహిళలకు ఉచిత శిక్షణ, ఉచిత టైలరింగ్, బ్యూటీ పార్లర్ ఏర్పాటు,గ్రామ యువశక్తి నైపుణ్య కేంద్రం ఏర్పాటు, తద్వారా గ్రామ అభివృద్ధికై యువతను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దడం,రైతు సేవా కేంద్రం ఏర్పాటు ద్వారా రైతులు సమస్యల పరిష్కారం లభిస్తుంది,
గ్రామ సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ క్లబ్ ఏర్పాటు,
వృద్ధాప్య పించన్ల సమస్యల పరిష్కారం దిశగా కృషి,ఆరోగ్య కేంద్రాల పర్యవేక్షణ, బలోపేతానికి మరింత కృషి, ప్రభుత్వ ఉద్యోగాల కోసం కోచింగ్ తీసుకునే వారికి 1000/- ఆర్థిక సహాయం (అర్హతను బట్టి)
ప్లాస్టిక్ రహిత గ్రామం,గా తీర్చిదిద్దుట,రామారెడ్డి ప్రతి కుటుంబం ఒక మొక్క ను నాటుట, ఫ్రీ ఫ్రైడే కార్యచరణ వేగవంతం చేయడం, బాలింతలు గర్భిణీలకు తక్షణమే వైద్యం, వాహనం, సౌకర్యం కల్పించడం వైకుంఠధామాల పునరుద్ధరణ, ఆల్కలిన్ మంచినీటి సౌకర్యం, బాలవికాస వాటర్ ప్లాంట్ ఏర్పాటు, డిజిటల్ లైబ్రరీలో అధునాతనమైన టీవీ ఏర్పాటు, బస్టాండ్ అభివృద్ధి, పక్కన ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు, బస్టాండ్ ప్రాంగణంలో విద్యుత్ ఏర్పాటుతోపాటు ఏర్పాటు చేసిన విగ్రహాలకు విద్యుత్ అలంకరణ, గ్రామంలోని ఒకటి రెండు చోట్ల వృద్ధుల కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసి వారికి వసతులు కల్పించడం లాంటి అనేక రకాలుగా గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడానికి మీ ముందుకు వస్తున్న మీ గ్రామ యువనేత చదువుకున్న అనుభవం ఉన్న యువకుడిని మీ బండి ప్రవీణ్ కుమార్ కు మీ అమూల్యమైన ఓటు లేడీస్ పర్స్ గుర్తు కు ఓటు వేసి గెలిపించి గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి ప్రతి ఒక్కరూ సాహశక్తుల సహకరించాలని కోరారు.

# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 4**

బీబీపేట్ గ్రామ సర్పంచ్ లేడి పర్సు గుర్తు అభ్యర్థిగా సుతారి మమత రమేష్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు. గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చాను. మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను. రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను



కోరారు.మీ అమూల్యమైన ఓటు లేడి పర్సు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.

# ఇస్రోజీవాడి సర్పంచ్ అభ్యర్థిగా మళ్లీ పెద్ద గంగయ్య

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ ఫుట్బాల్ గుర్తు అభ్యర్థిగా మళ్లీ పెద్ద గంగయ్య నామినేషన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు ఆలోచనతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు గ్రామ అభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలు నా సమస్యలు భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్ని వర్గాల వారికి అనుకూలంగా సేవలు అందిస్తారని కులమత విభేదాలు లేకుండా అందర్నీ సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చాను మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను రాజకీయంగా ఆర్థికంగా సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు నిస్వార్థ రాజకీయాలపై తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటా అని ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూసి చూపిస్తారని గ్రామస్తులను కోరారు మీ అమూల్యమైన ఓటు ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికల అధికారి




**దోమకొండ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

ఈరోజు మన దోమకొండ మండలం గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి సందర్శించారు. ఇందులో భాగంగా దోమకొండలోని పోలింగ్ స్టేషన్లను మరియు లింగుపల్లిలోని పోలింగ్ స్టేషన్లను పరిశీలించారు. అందులో మౌఖిక వసతుల గురించి గానీ ఓటింగ్ చేయు విధానం గురించి గానీ పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎస్సైప్రభాకర్ మరియు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు హాజరైనారు

# ఘనంగా ఆర్య వైశ్య నూతన అధ్యక్షుని ఘన సన్మానం

**ఎల్లారెడ్డి, డిసెంబర్ - 4(ప్రజా జ్యోతి)**

ఎల్లారెడ్డి మండల ఆర్యవైశ్య ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన సిద్ధి శ్రీధర్ గుప్తాని స్థానిక మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సురేందర్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు ప్రజాసేవలో ముందుంటారని వారు ఎల్లప్పుడూ దానధర్మాల్లో వెనకడుగు వేయరని అలాగే వ్యాపార పరంగా ఆర్యవైశ్యులు చాలా ముందంజలో ఉంటారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అలాగే నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి సిద్ధి శ్రీధర్ గుప్తా ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఉన్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశార. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ్యులు రాచకొండ రవీందర్, రాచకొండ, హరిబాబు స్వామి, ఆదిమూలం సతీష్ కుమార్, ఇమ్రాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ మద్యం పట్టివేత

**రామారెడ్డి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలం అన్నారం గ్రామంలో అక్రమ మద్యం పట్టివేత స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియలో భాగంగా సర్పంచ్ అభ్యర్థులు ఖరారు. అయ్యారు ఇదే క్రమంలో ఎన్నికల దృశ్య ఈసీ ఆదేశాల ప్రకారం మద్యం గాని నగదు గాని పంపిణీ జరగడానికి వీలులేదని ప్రభుత్వ నిబంధనల మేరకు రామారెడ్డి పోలీస్ సిబ్బంది రెవెన్యూ సిబ్బంది. అక్రమ మద్యం పట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి ఫ్లయింగ్ స్క్వాడ్, రెవెన్యూ మండల సీనియర్ అసిస్టెంట్ విద్యాసాగర్ అర్ధరాత్రి నమ్మదగిన సమాచారం మేరకు మద్యం పట్టుకోవడం జరిగింది. ఈ క్రమంలో పోలీస్ సిబ్బంది కూడా పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి డిసెంబర్ 4**

బీబీపేట్ గ్రామ సర్పంచ్ లేడి పర్సు గుర్తు అభ్యర్థిగా సుతారి మమత రమేష్ నామినేషన్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు. ఆలోచనతో ఉన్న వారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు. గ్రామాభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలే నా సమస్యలుగా భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని, అన్ని రంగాల వర్గాల వారికి అనుకూలంగా సేవలందిస్తానని కుల మత విభేదాలు లేకుండా అందరిని సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చాను. మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్ గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను. రాజకీయంగా, ఆర్థికంగా,సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి ఒక్క అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిస్వార్థ రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటానని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని గ్రామస్తులను



కోరారు.మీ అమూల్యమైన ఓటు లేడి పర్సు గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.

# ఇస్రోజీవాడి సర్పంచ్ అభ్యర్థిగా మళ్లీ పెద్ద గంగయ్య

**కామారెడ్డి రూరల్ డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామ సర్పంచ్ ఫుట్బాల్ గుర్తు అభ్యర్థిగా మళ్లీ పెద్ద గంగయ్య నామినేషన్ వేయడం జరిగింది ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ ఆశతో ఉన్నవారికి అధికారం ఇస్తే దోచుకుంటారు ఆలోచనతో ఉన్నవారికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తారు గ్రామ అభివృద్ధి ఉద్దేశంతో ప్రజలు ఆశీర్వదించి సర్పంచిగా గెలిపిస్తే అన్ని రంగాల్లో ముందుండి మీ సమస్యలు నా సమస్యలు భావించి నిరంతరం ప్రజాసేవ కొరకు కృషి చేస్తానని అన్ని  వర్గాల వారికి అనుకూలంగా సేవలు అందిస్తారని కులమత విభేదాలు లేకుండా అందర్నీ సమాన దృక్పథంతో ప్రతి ఒక్కరిని ఆత్మగౌరవంతో సమాజ సేవకు ముందుకు వచ్చాను మీరందరూ పెద్ద మనసు చేసుకొని సర్పంచ్గా గెలిపిస్తే అనేక అభివృద్ధి పనులు చేయిస్తాను రాజకీయంగా ఆర్థికంగా సమాజ సేవకు ముందుండి సేవ చేయడానికి అవకాశం ఇవ్వాలని గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు నిస్వార్థ రాజకీయాలపై తావు లేకుండా నిస్వార్థమైన సేవలను అందించడంలో ముందు ఉంటా అని ఒక అవకాశం ఇస్తే అభివృద్ధి అంటే ఏంటో చూసి చూపిస్తారని గ్రామస్తులను కోరారు మీ అమూల్యమైన ఓటు ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని



కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ప్రచారంలో వాడి వేడి

### దూసుకుపోతున్న దోకి లచ్చయ్య

**రామారెడ్డి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)**



మండల కేంద్రంలోని ఇస్సన్నపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకున్న నేపథ్యంలో సర్పంచ్ అభ్యర్థి డోకి లచ్చయ్య ప్రచారంలో దూసుకుపోతున్న తరుణం. ఆయనకు గ్రామస్తుల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ఇంటింటికీ తిరుగుతూ, తనదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామాభివృద్ధే తన లక్ష్యమని, గతంలో పెండింగ్లో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని దోకి లచ్చయ్య లగ్యాల హామీ ఇస్తున్నారు. ఆయన మాటతీరు, ప్రజలతో మమేకమయ్యే తీరు యువతతో పాటు వృద్ధులను కూడా ఆకర్షిస్తోంది. దీంతో, ఈసారి సర్పంచ్ ఎన్నికలలో బంపర్ మెజార్టీతో ఎన్నికయ్యే అవకాశం ఉందని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

## ఇంచార్జ్ ఎంపీడీవోగా ప్రవీణ్ కుమార్



**నాగిరెడ్డిపేట్, డిసెంబర్04(ప్రజాజ్యోతి):**

ఎన్నికల విధుల్లో అలసత్వం వహించిన నాగిరెడ్డిపేట్ మండల అభివృద్ధి అధికారిని లలితా కుమారిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడంతో ఆమెను విధుల నుంచి తొలగించి ఇంచార్జ  ఎంపీడీవోగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సూపరిండెంట్ గా విధులు నిర్వహిస్తున్న ప్రవీణ్ కుమార్ ను అదనపు బాధ్యతలను అప్పగించారు. దీంతో గురువారం ఎంపీడీవో గా ప్రవీణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించారు.

# నాలుగు గ్రామాల్లో ఏకగ్రీవ నామినేషన్లపై విచారణ

**ఎల్లారెడ్డి ఆర్డీఓ నేరల్ తాండ సందర్శన**



గాంధారి, డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)

గాంధారి మండల పరిధిలోని పిస్కాల్ గుట్ట, తిప్పారం తాండ, చెన్నపూర్, హేమ్లా నాయక్ తాండ గ్రామాల్లో సర్పంచ్ మరియు వార్డు సభ్యుల పదవులకు ఒక్కో నామినేషన్ మాత్రమే దాఖలు కావడంతో, అధికారుల బృందం గురువారం ఈ ప్రాంతాలను సందర్శించి విచారణ చేపట్టింది.తహసీల్దార్ రేణుక చౌహన్, ఎంపీడీఓ రాజేశ్వర్, ఎస్ఐ ఆంజనేయులు గ్రామాల్లో ప్రత్యక్ష పరిశీలన జరిపి ప్రజలతో సమావేశమయ్యారు. ఏకగ్రీవ నామినేషన్లు ప్రజల స్వచ్ఛంద నిర్ణయంతోనో లేదో తెలుసుకునేందుకు గ్రామ పెద్దలు, మహిళలు, యువకులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు.తదుపరి ఎల్లారెడ్డి ఆర్డీఓ నేరల్ తాండను చేరుకుని గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు. ఏకగ్రీవ ఎన్నికల నేపథ్యంపై ప్రజల స్పందనను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంలో నేరల్ తాండ గ్రామస్తులు తమ ప్రాంతంలో సోయా, మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు.

## ప్రజలు ఆదరిస్తే అభివృద్ధి చేస్తా

**అభ్యర్థి ల్యాగ్యాల మహిపాల్**



రామారెడ్డి డిసెంబర్ 04 (ప్రజా జ్యోతి)మండల కేంద్రంలోని రామారెడ్డిగ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో, రామారెడ్డి సర్పంచ్ అభ్యర్థి ల్యాగ్యాల మహిపాల్ కు టీవీ రిమోట్ గుర్తు కేటాయించడం జరిగి ంది. ప్రజలందరూ అధిక సంఖ్యలో సహకరించి మీ యొక్క అమూల్యమైన ఓటును టీవీ రిమోట్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు.గ్రామ అభివృద్ధి నా లక్ష్యం గతంలో పెండింగ్లో ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని లగ్యాల మహిపాల్ హామీ ఇస్తున్నారు.

## విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

**ఎల్లారెడ్డి, డిసెంబర్-4(ప్రజా జ్యోతి)**

విద్యార్థుల సంరక్షణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడిఓ తాహెరా బేగం తెలిపారు. గురువారం స్థానిక బాలబాలికల వసతి గృహం విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎన్నికల వేళ సిరికొండలో భద్రతా కట్టుదిట్టం

## ఏసిపి రాజా వెంకటరెడ్డి పర్యటనతో మండలంలో ఎన్నికల తయారీకి గట్టి మెరుగు



**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 4 (ప్రజా జ్యోతి)**

స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ, సిరికొండ మండలంలో న్యాయంగా, శాంతియుతంగా పోలింగ్ జరగాలనే లక్ష్యంతో నిజామాబాద్ ఏసిపి రాజా వెంకటరెడ్డి గురువారం సిరికొండ మండలాన్ని విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల వాతావరణాన్ని సమీక్షించడమే కాకుండా, ఎలాంటి రాజకీయ ఉద్రిక్తతలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు.

సిరికొండ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఏసిపి రాజా వెంకటరెడ్డి, స్టేషన్‌లోని మొత్తం సిబ్బందితో సమావేశమై, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నిఘా వ్యవస్థను మరింత కఠినతరం చేయాలని ఆదేశించారు. సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను ఖచ్చితంగా గుర్తించి ప్రత్యేక బలగాలను
మోహరించాలి. గ్రామాల్లో సమస్య సృష్టించే వ్యక్తులపై ముందస్తు బైండోవర్ చర్యలు తీసుకోవాలి.
బీట్ వ్యవస్థను బలోపేతం చేసి, రాత్రి%-%పగలు పెట్రోలింగ్‌ను మరింత క్రమబద్ధీకరించాలి.
ఎన్నికల ప్రచారం సమయంలో చట్ట ఉల్లంఘనలు, మద్యం సరఫరాలు, అక్రమ నగదు ప్రవాహంపై ప్రత్యేక నిఘా పెట్టాలి.
పోలింగ్ రోజు వేళల్లో అదనపు సిబ్బందిని మోహరించేందుకు సిద్ధంగా ఉండాలి.
ఎన్నికల డ్యూటీల్లో సిబ్బంది నిష్పక్షపాతంగా, కఠినంగా వ్యవహరించాలని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు.

గడ్కోలు %-% సిరికొండ మార్గంలో క్షేత్రస్థాయి పర్యటన

స్టేషన్‌లో సమీక్ష అనంతరం ఏసిపి రాజా వెంకటరెడ్డి గడ్కోల్, సిరికొండ, మార్గంలో పోలింగ్ స్టేషన్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. పోలింగ్ స్టేషన్



ప్రాంగణాలు, చుట్టుపక్కల పరిస్థితులు, రూట్ మ్యాప్స్, పోలీసుల కవరేజీలపై అధికారులుతో సమీక్ష నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ర్యాంపులు, నీటి సదుపాయాలు, లైన్ల ఏర్పాట్లు వంటి ఎన్నికల కమిషన్ తీసుకోవాల్సిన చర్యల వివరాలపై కూడా ఆయన సూచనలు జారీ చేశారు.

సమస్యాత్మక పంచాయతీల వివరాలు సేకరణ

కొన్ని గ్రామాల్లో గత ఎన్నికల్లో ఉద్రిక్తతలు, వివాదాలు చోటు చేసుకున్న నేపథ్యంలో, ఏసిపి రాజా వెంకటరెడ్డి మండలంలోని సమస్యాత్మక గ్రామ పంచాయతీల వివరాలను స్థానిక అధికారుల నుంచి తెలుసుకున్నారు.
పోలింగ్ రోజున ఏ చిన్న ఉద్రిక్తత తలెత్తకుండా ముందస్తుగా అదనపు బందోబస్తు మోహరించాలని నిర్ణయించారు.

గ్రామ పెద్దలు %-% స్థానిక ప్రజా ప్రతినిధులకు స్పష్టమైన హితబోధ

ఏసిపి వివిధ గ్రామాల పెద్దలు, స్థానిక నాయకులను కలుసుకుని,
శాంతియుతంగా ప్రచారం కొనసాగించాలని,
పార్టీ అనుచరులు పరస్పరం గౌరవం పాటించాలని,
ఎన్నికల వేళలో యువతను రెచ్చగొట్టే ప్రయత్నాలు ఏవీ చేయవద్దని, హితబోధ చేశారు.
గ్రామాల్లో ఎన్నికల వాతావరణం ప్రశాంతంగా ఉండేలా గ్రామ పెద్దలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

పోలీసుల సిద్ధతపై పూర్తి స్థాయి రివ్యూ

పోలింగ్ కేంద్రాల వద్ద సిసిటీవీ కెమెరాల అమరిక, రూట్ బ్యారికేడ్లు, నిఘా పాయింట్లు, సంఖ్య వంటి అంశాల వివరాలు తెలుసుకుని నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. అవసరమైతే అదనపు ఫోర్సులను కూడా మోహరించేందుకు ఉన్నతాధికారులతో చర్చిస్తామని చెప్పారు. ఈ పర్యటనలో ధర్పల్లి సీఐ బి. బిక్షపతి, సిరికొండ ఎస్సై జె. రామకృష్ణ, స్టేషన్ సిబ్బంది, బీట్ కానిస్టేబుళ్లు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు

## సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన దళిత సామాజిక వర్గానికి చెందిన ఎల్లయ్య



**కమ్మర్ పల్లి డిసెంబర్ 4 ప్రజా జ్యోతి**

నిజామాబాద్ జిల్లా కమ్మర్‌పల్లి మండలం కొనసముందర్ గ్రామంలో సర్పంచ్ పదవికి నామినేషన్ దాఖలు చేసిన కొలిప్యాక ఎల్లయ్య ప్రజాభివృద్ధే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రతి కుటుంబం అభ్యున్నతే దిశగా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.
సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామ పురోగతికి అంకితభావంతో పనిచేస్తానని ఎల్లయ్య హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు%-%సమాధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు.
ప్రజల ఆశీర్వాదమే నా బలం,మీ నమ్మకానికోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను"అని కొలిప్యాక ఎల్లయ్య తెలిపారు.

## మద్యం తాగి డయల్ 100 కు కాల్ చేసిన వ్యక్తికి 500 జరిమానా

**నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 4 (ప్రజా జ్యోతి)**



మద్యం తాగి డయల్ 100 కు కాల్ చేసిన వ్యక్తికి 500 జరిమానా. డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామానికి చెందిన కొత్త పాట లక్ష్మణ్ మద్యం మత్తులో డయల్ 100 కి కాల్ చేసి విధులకు ఆటంక కలిగించారని నిజామాబాద్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మొదటిసారిగా కాబట్టి 500 రూపాయల జరిమానా విధించారు. మరొకసారి ఇదేవిధంగా డయల్ 100 కు కాల్ చేస్తే జైలుకు పంపిస్తామని మెజిస్ట్రేట్ హెచ్చరించారని డిచ్పల్లి ఎస్సై షరీఫ్ తెలిపారు.

## గ్రామ అభివృదే తమ లక్ష్యం. సర్పంచ్ అభ్యర్థి వీనిల ప్రదీప్.

**కమ్మర్ పల్లి డిసెంబర్ 4, ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండల కేంద్రం సర్పంచ్ పదవికి గురువారం రోజున చింత వీనిల ప్రదీప్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రజాభివృద్ధే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి, ప్రతి కుటుంబం అభ్యున్నతే దిశగా కృషి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు.
సర్పంచ్‌గా అవకాశం కల్పిస్తే గ్రామ పురోగతికి అంకితభావంతో పనిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యలు%-%సమాధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు చెప్పారు.
ప్రజల ఆశీర్వాదమే నా బలం,మీ నమ్మకానికోసం పని చేయడానికి సిద్ధంగా ఉన్నాను"అని తెలిపారు.



## సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ఇందల్వాయి, డిసెంబర్ 04,( ప్రజా జ్యోతి న్యూస్):**

ఉమ్మడి మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీజనల్ వ్యాధులపై ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్ ఆశా కార్యకర్తల నెల వారి సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల ఎచ్. ఐ. వి %ఽ%ఎయిడ్స్ పై అవగాహన నిర్వహిచడం జరిగిందని లైంగిక వ్యాదులైన సిఫీలిస్, గానేరియా, క్లామిడియా, ట్రైకోమోనిసిస్, హెర్పిస్, చంక్రాయిడ్, ఎచ్. పి. వి, హెపటైటిస్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగిందని. ఇవి లైంగిక సంబంధాల ద్వారా ఒకరి నుండి ఒకరికి వ్యాపిస్తాయి.. లైంగిక వ్యాదుల సేవల కోసం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో 234 రూమ్ లో సంప్రదించగలరని ఆయన తెలిపారు.. అపరిచితులు లేదా ఒకరి కంటే లైంగిక భాగస్వాములతో సంబంధాల్లో కండోమ్ లను క్రమం తప్పకుండ ఉపయోగించాలని క్రమం తప్పకుండ వైద్య పరీక్షలు చేయించుకోవాలని. కీటక జనిత వ్యాదుల గురించి మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, జ్వరమునకు సంబంధించి రక్త పరీక్షలు కూడా చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులలో ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని,దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా డెంగ్యూ,చికున్ గున్యా,ఫైలేరియా, మెదడు వాపు లాంటి వ్యాధులు అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని,100 ఇండ్ల చుట్టూ గల పరిసర ప్రాంతాలలో డెమో పాస్ స్ప్రే చేయాలని,. ఇంటింటికి జ్వరం సర్వే ఆశా కార్యకర్తలచే నిర్వహించలని, ప్రతి శుక్రవారం నిర్వహించే ఇంటింటి కార్యక్రమం యొక్క ముందస్తు ప్రణాళికలను సిద్ధంగా ఉంచుకోవాలని, లార్వా నివారణ కొరకు వాడే టెమోఫాస్ ను అందుబాటులో ఉంచుకోవాలని, డెంగ్యూ కేసు వచ్చిన గ్రామంలో నాలుగు వారాలపాటు ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని.. ఈ కార్యక్రమంలో జిల్లా సంపూర్ణ సురక్ష ,జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి,మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్ , ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ,రాజేందర్,దేవపాలం,క్షయ నోడల్ సూపర్వైజర్ పద్మ,ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు



# ఘనంగా దత్తాత్రేయ జయంతి ఉత్సవాలు.





**బోధన్ డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)**

ఎడపల్లి మండలంలోని తానాకలాన్ గ్రామం మంగళవారం భక్తి శ్రద్ధలతో నిండిపోయింది. గ్రామంలోని మాణిక్ ప్రభు మఠంలో దత్త జయంతి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేద పండితులు మితిలేష్ మహారాజ్ ఆధ్వర్యంలో తెల్లవారుజాము నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించి స్వామివారికి మహా నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పండితుడు మితిలేష్ మహారాజ్ మాట్లాడుతూ, “సుమారు రెండు వందల సంవత్సరాల క్రితం మా పూర్వీకులు హుమ్నాబాద్‌లోని మాణిక్ నగర్ నుండి స్వామివారి నిర్గుణ పాదుకలను గ్రామానికి తీసుకొచ్చి ఈ దత్త మఠాన్ని నిర్మించారు. అప్పటినుంచి ప్రతి సంవత్సరం మార్గశిర శుద్ధ దశమి నుండి పౌర్ణమి వరకు ఉత్సవాలు నిరంతరం కొనసాగుతున్నాయి,” అని తెలిపారు. సంతానం కోసం ఆకాంక్షించే దంపతులకు దత్త జయంతి రోజున స్వామివారిని ఉయ్యాలలో పడుకోబెట్టి ఊపి, అనంతరం ఒడిలో పెట్టుకునే సంప్రదాయం ఎంతో పుణ్యప్రదమైందనే నమ్మకం భక్తుల్లో ఉన్నదని ఆయన చెప్పారు. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్న ఔదుంబర కల్పవృక్షం దర్శించుకుంటే సుఖ సౌఖ్యాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదిస్తుందని స్థానిక పండితులు పేర్కొన్నారు. స్వామివారి జయంతి పురస్కరించుకుని నిర్వహించిన పల్లకి సేవ విశేష ఆకర్షణగా నిలిచింది. భక్తులు భజనలు చేస్తూ స్వామివారిని ఊరేగించగా, గ్రామం అంతా ఆధ్యాత్మికతతో మార్మోగింది. ఉత్సవాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి



భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ తరఫున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమం నిర్వహణలో గ్రామస్థులు అనిల్, సురేష్, మురళీధర్, సంతోషం, గంగాధర్, పొల్డ శ్రీనివాస్, కమలాకర్, గంగరాజు, యువకులు ముఖేష్, శ్రావణ్, బానుచందర్, శంకర్, నరేందర్ తదితరులు భాగస్వాములు అయ్యారు.

# చలి కాలంలో డ్రైవర్లు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎస్సై సూచనలు

**ఇందల్వాయి. డిసెంబర్, 4 (ప్రజా జ్యోతి)**

ఇందల్వాయి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని పొగమంచు వలన రోడ్డు, వాహనాలు, పాదచారులు, జంతువులు, సిగ్నల్స్ సరిగ్గా కనిపించవు. ఈ కాలంలో డ్రైవర్లు ముందు ఉన్న వాహనాలు, ఆగి ఉన్న వాహనాలు ఎంత దూరం ఉన్నాయో అంచనావేయడం కష్టం అవుతుంది. ఈ చలి కాలంలో డ్రైవర్లు ఈ క్రింద తెలిపిన జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలను నివారించవచ్చు. అని ఇందల్వాయి ఎస్సై సందీప్ వాహనదారులకు సూచించారు.

గమ్యస్థానానికి వెళ్ళవలసిన క్రమంలో కొద్దిగా ముందుగానే బయలుదేరండి. (పొగమంచు వలన ఆలస్యం అయ్యే ప్రమాదం ఉంది కనుక ముందుగా బయలుదేరితే డ్రైవింగ్ చేస్తున్నప్పుడు తొందరగా వెళ్ళాలనే ఆలోచనను నివారించవచ్చు).

అతివేగాన్ని, ఓవర్ టేకింగ్ నివారించండి. (ముందుగా ఉన్న వాహనాలకు రోడ్డు కనిపించకపోవడం వలన వేగంగా వెళ్ళడం వలన వాహనం కంట్రోల్ తప్పే ప్రమాదం ఉంది. ఓవర్ టేకింగ్ వలన ముందున్న వాహనం ఎంత దూరంలో ఉందో అంచనావేయడం కష్టం).

లోబీమ్ లైట్లను వాడండి. (పొగ మంచు వలన హై బీమ్ లైట్ల నుండి వచ్చే కాంతి విచ్ఛిన్నమై ముందు చూడడం కష్టం అవుతుంది. లోబీమ్ లైట్లు ఉండటం వలన వెనుక లైట్లు, మిగతా వాహనదారులకు క్లియర్ గా మీ




వాహనం ఎంత దూరంలో ఉందో తెలుస్తుంది అని ఎస్సై సందీప్ వాహనదారులకు సందీప్ వాహనదారులకుసూచించారు. చలికాలంలో వాహనదారులు అందరూ తగు జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిస్తూ మీ ప్రజా జ్యోతి.. పి నర్సింలు

# కమ్మర్ పల్లిలో 138 నామినేషన్ల దాఖలు

**- సర్పంచ్ స్థానాలకు 35, వార్డు స్థానాలకు 138**

**కమ్మర్ పల్లి డిసెంబర్ 4,ప్రజా జ్యోతి**

మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలో నామినేషన్ల దాతలలో భాగంగా రెండవ రోజైన గురువారం నాటికి 138 నామినేషన్లు దాఖలు అయ్యాయి. మండలంలో 14 గ్రామపంచాయతీలు, 138 వార్డు స్థానాలు ఉన్నాయి. వీటిలో మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 10, వార్డు స్థానాలకు 14 నామినేషన్లు దాఖలు అవ్వగా, రెండో రోజు సర్పంచ్ స్థానాలకు 25, వార్డు స్థానాలకు 90 నామినేషన్లు దాఖలు అయ్యాయి.కోనాపూర్ క్లస్టర్ లో 3 గ్రామ పంచాయతీలు, 24 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు 12, వార్డు స్థానాలకు 25 నామినేషన్లు వచ్చాయి. కోన సముందర్ క్లస్టర్ పరిధిలో 4 గ్రామ పంచాయతీలు, 36 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు 10, వార్డు స్థానాలకు 30 నామినేషన్లు దాఖలయ్యాయి. చౌట్ పల్లి క్లస్టర్ పరిధిలో 3 గ్రామ పంచాయతీలు, 36 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు 6, వార్డు స్థానాలకు 28 నామినేషన్లు వచ్చాయి. కమ్మర్ పల్లి క్లస్టర్ పరిధిలో 4 గ్రామ పంచాయతీలు, 42 వార్డులు ఉండగా సర్పంచ్ స్థానాలకు 7, వార్డు స్థానాలకు 21 నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ తెలిపారు. కాగా నామినేషన్లకు చివరి రోజైన శుక్రవారం పెద్ద మొత్తంలో అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే అవకాశానందున అవసరమైన ఏర్పాట్లు అన్ని పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు.

# సర్పంచ్ అభ్యర్థి ప్రచారానికి ప్రజాదరణ



బోధన్ డిసెంబర్ 04 (ప్రజాజ్యోతి)

నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని కుర్నపల్లి గ్రామంలో స్థానిక ఎన్నికల సమరం వాడి వేడిగా మారింది. సర్పంచ్ అభ్యర్థి దుబ్బాక రవీందర్ గౌడ్ ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత 10 సంవత్సరాలుగా సర్పంచ్‌గా పనిచేస్తూ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేసినట్టు పేర్కొన్నారు. మరోసారి అవకాశం ఇచ్చిన పక్షంలో కుర్నపల్లిని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని ఎటువంటి సమస్య అయినా పరిష్కరించేందుకు సిద్ధంగా ఉంటానని, గ్రామ ప్రజలు ఏ ఆపదలో ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఉంగరం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యదేచ్ఛగా అక్రమ ఇంటి నిర్మాణం

**- హైకోర్టు ఉత్తర్వులు సైతం బేఖాతరూ**

**- అధికారుల అవినీతికి నిదర్శనం**

**భిక్కనూరు,డిసెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

బిక్కనూరు మండలం పెద్ద మల్లారెడ్డి గ్రామంలో అక్రమంగా ఇంటి నిర్మాణ పనులు యదేచ్ఛగా చేపట్టారు. గ్రామంలోని సర్వే నంబర్ 1111/అ 10 గుంటల భూమి తనదని అక్రమంగా కబ్జా చేస్తున్నారని హైకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు హైకోర్టు డబ్ల్యూ పి 28877 /2025 ప్రకారం ఉత్తర్వులు ఇచ్చింది. అయినప్పటికీ అధికారుల అండతో ఇంటి నిర్మాణం యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. విషయం కోర్టు వరకు వెళ్లడంతో గ్రామ కార్యదర్శి తో పాటు నేరుగా డి ఎల్ పి ఓ పర్యవేక్షిస్తున్నారు. అయినప్పటికీ ఇంటి నిర్మాణం కొనసాగడం గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. ప్రాథమికంగా గ్రామంలో చేపట్టే నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యత కార్యదర్శికి ఉన్న ఏమీ పట్టనట్టు చేతులు ముడుచుకొని కూర్చోవడంతో పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు అనుమానాలు. ఇల్లు లేని చోట ఇల్లు ఉన్నట్టుగా రికార్డు సృష్టించి ఆన్లైన్ చేసింది కార్యదర్శి దీంతో విషయం కోర్టు వరకు వెళ్ళింది. ఇది ఇలా ఉండగా కార్యదర్శి తో పాటు డి ఎల్ పి ఓ సైతం ఇంటి నిర్మాణం చేపడుతున్న ప్రదేశాన్ని పలుమార్లు పరిశీలించినప్పటికీ నిర్మాణం ఆపడం లేదంటే పరిస్థితి ఏంటో ఇట్టే అర్థమవుతుంది. ఇదిలా ఉండగా ప్రజా జ్యోతి దినపత్రిక ప్రతినిధి గురువారం గ్రామాన్ని సందర్శిస్తున్న క్రమంలో ఇంటి నిర్మాణం కొనసాగుతుంది. అక్రమ నిర్మాణ జరుగుతున్న ఇంటిని ఫోటో తీసేందుకు ప్రయత్నించగా ప్రతినిధిని బెదిరించే ప్రయత్నం చేశారు.ఇట్టి విషయమే కార్యదర్శి లక్ష్మి నీ వివరణ కోరగా ఇంటి నిర్మాణానికి అనుమతి ఇవ్వలేదని చెప్పారు. ఇంటి నిర్మాణం చేపట్టడం లేదన్నారు ఇట్టి విషయమై నోటీసులు ఇచ్చామని అయినా ఈ విషయం డిఎల్పిఓ శ్రీనివాస్ చూస్తున్నారు తనకేమీ తెలియదని స్పష్టం చేసింది.దీనికి పూర్తి బాధ్యత డి ఎల్ పి ఓ తీసుకున్నారు అని చెప్పుకొచ్చింది. ఆక్రమ నిర్మాణం పట్ల కార్యదర్శికి, డి ఎల్ పి ఓ కి అంత ప్రేమ ఎందుకు అధికారులే తేల్చాలి?

